క్లుప్తంగా

నేడు స్పీకర్ పర్యటన

బూర్జ: మండలంలోని ఉప్పినివల గ్రామ సచివాలయం పరిధి సింగన్నపాలెంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

మాటామంతీ..


వ్యవసాయ కూలీలు, రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పాతపట్నం మండలంలోని కాగువాడ, కొరసవాడ గ్రామాల వద్ద సుమారు రూ.7 కోట్ల ఖర్చుతో మహేంద్రతనయ నదిపై వంతెన నిర్మాణం పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవం కూడా చేశారు. ఆ వంతెన వద్దకు సోమవారం ఉదయానికే పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి చేరుకున్నారు. అప్పటికే పొలం పనులకు వెళుతున్న రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడారు. వారి కష్ట సుఖాలను తెలుసుకున్నారు. జగనన్న పాలనలో అలమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి కోసం అడిగి తెలుసుకున్నారు. ఈ నెల నుంచి పింఛన్ రూ.3వేలు వస్తాయని వారికి అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు.

పింఛన్ పెంపుపై అవగాహన

పాతపట్నం: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని శోభ పంచాయతీ బైదలాపురం గిరిజన గ్రామంలో రూ.3 వేలకు పింఛన్ మొత్తం పెంచడంపై సోమవారం అవగాహన కల్పించారు. మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, సర్పంచ్‌లు అప్పలనాయుడు, ఆనంద్, ఎంపీటీసీ అర్జునుడు పాల్గొన్నారు.

హిరమండలంలో..

హిరమండలం: దేశంలో పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. రుగడలో పింఛన్ల పెంపు ఉత్సవాలను సోమవారం నిర్వహించారు. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానంగా సీఎం జగన్ భావించారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, సర్పంచ్ దేవి తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ మాజీ చైర్మన్ మృతికి సంతాపం


దేవేంద్ర (ఫైల్)

సారవకోట: సారవకోట పీఏసీఎస్ మాజీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ, చిన్న గుజ్జువాడ గ్రామానికి చెందిన కొండాల దేవేంద్ర (53) ఆదివారం మృతి చెందారు. గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు భార్య త్రివేణి, ఇద్దరు కుమారులున్నారు. దేవేంద్ర కుటుంబాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పరామర్శించారు. దేవేంద్ర మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. పరామర్శించి వారిలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, తదితరులు పరామర్శించి, సంతాపం తెలియజేశారు.

ప్రభుత్వ విద్య బలోపేతం అందరి బాధ్యత


డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

కొత్తూరు: ప్రభుత్వ విద్య బోలోపేతం చేయడంలో అందరూ బాధ్యత వహించాలని ఎంఈఓలు గోవిందరావు, శ్రీనివాసరావు అన్నారు. మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యూటీఎఫ్-2024 డైరీ, క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. నాణ్యమైన విద్యబోధన కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం సమకూరుస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని ప్రతీ విద్యార్థి పప్రంచంతోపాటు పడేలా బోధన అందించాలన్నారు. మెట్టూరు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం డీఎల్ నర్సింహం, యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శోభనబాబు, విజయకుమార్, జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, టి.భద్రయ్య, దండు ప్రకాశరావు పాల్గొన్నారు.

4 నుంచి పింఛన్ల పంపిణీ

బూర్జ: ఈ నెల 4వ తేదీ నుంచి మండలంలో అన్ని రకాల పింఛన్లను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని ఎంపీడీఓ ఎం.రవీంద్ర బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జనవరి నుంచి ప్రభుత్వం పెంచిన రూ.3 వేల పింఛన్‌ను ఈ నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో అందజేయనున్నట్టు తెలిపారు.


ఆమదాలవలస: స్పీకర్ తమ్మినేని సీతారాంకు కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు


పాతపట్నం: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పోలాకి: మబగాంలో ఎమ్మెల్యే కృష్ణదాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారులు


జలుమూరు: బొడ్డపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయుడు, విద్యార్థులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు గ్రామాలు, పట్టణాల్లో ఘనంగా నిర్వహించారు. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. 2024 సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఆదివారం అర్ధ రాత్రి నుంచే అందరూ రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువతీ, యువకుల డ్యాన్స్‌లు, డీజే సౌండ్‌లు, బాణసంచా శబ్దాలతో హోరెత్తించారు. కొత్త సంవత్సరంలో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. అలాగే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే ప్రజాప్రతినిధులు, అధికారులకు ఉద్యోగులు, రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు.

- సాక్షి నెట్‌వర్క్


పోలాకి: చీడివలసలో మండల సలహాదారుడు ముద్దాడ భైరాగినాయుడుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న యూటీఎఫ్ సంఘ నాయకులు


సారవకోట: ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడుకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు


హిరమండలం: ఎంపీపీ తూలుగు తిరుపతిరావు దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్న అధికారులు, నాయకులు


ఆమదాలవలస రూరల్: ఎంపీపీ తమ్మినేని శారదకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది


పొందూరు: తాడివలస జెడ్పీహెచ్ఎస్‌లో పూల మొక్కలను పంపిణీ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


సారవకోట: వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు


సారవకోట: ఎమ్మార్సీలో కేక్ కట్ చేస్తున్న ఎంఈఓలు రమణ, భూలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది


నరసన్నపేట: ఎంపీడీఓ బి.మధుసూదనరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది


నరసన్నపేట: తహసీల్దార్ సింహాచలంకు శుభాకాంక్షలు తెలుపుతున్న వీఆర్వోలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది


పాతపట్నం: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్


ఆమదాలవలస: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు


కొత్తూరు: మెట్టూరు బిట్-1లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు, అభిమానులు


నరసన్నపేట: ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పొందర కార్పొరేషన్ సుడా చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు


ఎల్.ఎన్.పేట: ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు


జలుమూరు: తహసీల్దార్ సత్యంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బంది


బూర్జ: లక్కుపురంలో ఎంపీపీ కర్నేన దీపకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, అధికారులు


సరుబుజ్జిలి: ఆమదాలవలసలో స్పీకర్ తమ్మినేని సీతారాంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులు

సంక్షేమ పథకాలు అమలు సీఎం జగన్‌కే సాధ్యం

- గ్రామ సచివాలయం, ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: సంక్షేమ పథకాలు అమలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో చింతలపేట గ్రామంలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ ఆరోగ్య ఉపకేంద్రాలను సోమవారం ప్రారంభించారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలనే భావనతో ప్రభుత్వం ప్రజల వద్దకే పరిపాలనను తీసుకువచ్చిందన్నారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా, ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఈఓపీఆర్డీ గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పేడాడ రమణ, గురుగుబెల్లి చంద్రయ్య, సీపాన గోవిందరావు, గురుగుబెల్లి చలపతిరావు, మెట్ట వసంతరావు, గురుగుబెల్లి నీలారావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


చింతలపేటలో వైఎస్సార్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: ప్రతిపక్షాల విమర్శలను వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా విభాగం తిప్పికొట్టాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లుగా యాక్టివ్‌గా ఉన్నవారికి పార్టీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతకంతో ఉన్న గుర్తింపు కార్డులను ఆదివారం పోలాకిలో అందజేశారు. ప్రస్తుతం సోషల్ మీడియా యువతను ఎక్కువగా ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయిలో అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యతలపై ప్రచారం చేయాలన్నారు. మళ్లీ సీఎం జగన్ ప్రమాణస్వీకారం చేయటంలో మీ పాత్ర కీలకంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ భైరాగి నాయుడు, పార్టీలో వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో గ్రామస్వరాజ్యం

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో గ్రామస్వరాజ్యం స్థాపించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండల కేంద్రంలో నూతన సచివాలయం భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. సచివాలయం ఆవరణలో ఉన్న అంబేడ్కర్, దివంగత మాజీ ఎమ్మెల్యే డోల సీతారాములునాయుడుల విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లో పరిపాలన అందుతుందన్నారు. విపక్షాల ఆరోపణలన్నీ కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని అన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడి సొంత నియోజకవర్గంలో నిర్మాణం చేపడుతున్న మూలపేటపోర్టు, పలాసలో ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించిన కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రి, తాగునీటి ప్రాజెక్టులపై ఆయన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

క్యాలెండర్ల ఆవిష్కరణ


పాతపట్నం: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి, ఉపాధ్యాయులు


సారవకోట: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, సర్వేయర్లు

సారవకోట: సచివాలయ సర్వేయర్ల సంఘం 2024 క్యాలెండర్‌ను సంఘం మండల కో ఆర్డినేటర్ పాపారావు ఆధ్వర్యంలో తహసీల్దార్ హనుమంతరావు సోమవారం ఆవిష్కరించారు. డీటీ మధుబాబు, మండల సర్వేయర్ రామకృష్ణ, గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కో ఆర్డినేటర్ లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: పీఆర్‌టీయూ-2024 క్యాలెండర్‌ను పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు భీమసేన పండా, గౌరవ అధ్యక్షుడు ఆర్.మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి బి.మిన్నారావు, అంపోలు రమేష్, సారిక రామారావు, బి.రామ్మూర్తి, రాష్ట్ర కార్యాదర్శి అమర జనార్దనరావు, హిరమండలం, మెళియాపుట్టి, సారవకోట మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీవి నయవంచన సభలు

నరసన్నపేట: బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, ఇన్నాళ్లు పట్టించుకోని టీడీపీ ఇప్పుడు జయహో బీసీ సభలంటూ ప్రజల వద్దకు వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు మోసపూరితమని పొందర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజాపు అప్పన్న అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ ఆరంగి మురళి, పార్టీ నాయకుడు కేసీహెచ్‌బీ గుప్తతో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతోనే టీడీపీ కొత్తగా బీసీలకు రక్షణ చట్టం, ప్రత్యేక మేనిఫెస్టో కట్టు కథలు అల్లుతుందని విమర్శించారు. ప్రజలు 14 ఏళ్ల అధికారం ఇస్తే బీసీలను పట్టించుకోకుండా.. పెత్తందార్లు అయిన మరికొన్ని కులాలకు అందలం ఎక్కించారన్నారు. బీసీ జయహో నినాదం దొంగనాటకమన్నారు. వైఎస్సార్‌సీపీలో బీసీ కులాలకు సమాన ప్రాతిపదికన గౌరవం కల్పించారన్నారు. 56 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు పెట్టి ఆయా కులాలకు మేలు చేశారన్నారు. జిల్లాలో మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అందరూ వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న అప్పన్న, మురళి, తదితరులు

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

నరసన్నపేట/ఎల్.ఎన్.పేట/ఆమదాలవలస రూరల్: వైఎస్సార్‌సీపీ మండల కమిటీలను పార్టీ కేంద్రం కార్యాలయం తాడేపల్లి నుంచి ఆదివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మమోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి భాగస్వామ్యం కల్పించారు.

• నరసన్నపేట ..

వైఎస్సార్‌సీపీ నరసన్నపేట మండలం కమిటీ అధ్యక్షుడిగా లుకలాపు రవికుమార్, వైస్ ప్రెసిడెంట్లుగా బగ్గు రమణయ్య, మూకళ్ల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శులుగా బైరి కాలిదాస్, చింతల సత్యం, ప్రగడ గోపి, ట్రెజరర్‌గా రావాడ రామారావు, కార్యదర్శులుగా గదిలి రమేష్, లుకలాపు గోవిందరావు, బైరి శ్రీను, పాగోటి చిన్నబాబు, వేలాల రమేష్‌ను నియమించారు.

• జలుమూరు ..

పార్టీ మండల కమిటీ అధ్యక్షుడిగా కనుసు సీతారాం, వైస్ ప్రెసిడెంట్లుగా పొన్నాన ముసలి నాయుడు, కోన దామోదరరావు, ప్రధాన కార్యదర్శులుగా మొయ్యి మన్మథరావు, బొంగు గోవిందరావు, బగ్గు లక్ష్మణరావు, ట్రెజర్‌గా నంబాన మాధవాచార్యులు, కార్యదర్శులుగా వాన గోవిందరావు, ధర్మాన శిమ్మన్న, కరగాన కొండయ్య, సంపతిరావు రమణమూర్తి, బక్క అప్పన్నను నియమించారు.

• పోలాకి మండలం..

పార్టీ అధ్యక్షుడిగా కణితి కృష్ణారావు, వైస్ ప్రెసిడెంట్లుగా రాయల మల్లేశ్వరరావు, గురు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా గొల్లంగి కృష్ణారావు, దోని నాగరాజు, డోల సాయిప్రసాద్, ట్రెజరర్‌గా సుంకరి దామోదరరావు, కార్యదర్శులుగా గురువల్లి వెంకటేశ్వరరావు, మెండ హరిప్రసాద్, రెడ్డి లక్ష్మీనారాయణ, దండుపాటి సూర్యనారాయణ, నందుపల్లి పైడయ్యను నియమించారు.

• సారవకోట ..

పార్టీ అధ్యక్షుడిగా వరుదు వంశీకృష్ణ, వైస్ ప్రెసిడెంట్లుగా మామిడి కాంతారావు, నిక్క వెంకటకృష్ణారావు, ప్రధాన కార్యదర్శులుగా కొండాల రాజు, యాళ్ల శ్యామసుందరరావు, బూర్లె మోహనరావు, ట్రెజరర్‌గా పల్లి కృష్ణారావు, కార్యదర్శులుగా మెండ సూర్యనారాయణ, సి.రాజశేఖర్, పల్లి శ్రీహరి, సప్ప శ్రీను, వరుదు వెంకటరమణను నియమించారు. అలాగే ప్రతీ మండలానికి 15 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా నియమించారు.

• ఎల్.ఎన్.పేట ..

పార్టీ అధ్యక్షుడిగా పెనుమజ్జి విష్ణుమూర్తి, ఉపాధ్యక్షులుగా రెడ్డి లక్ష్మణరావు, ఈగల చిన్నారావు, జనరల్ కార్యదర్శులుగా బి.మల్లేశ్వరరావు, గేదెల శ్రీనివాసరావు, అన్నెపు సూర్యదేవ్, కోశాధికారిగా పంచిరెడ్డి రామారావు, కార్యదర్శులుగా కెల్ల గణపతిరావు, శిమ్మ తేజేశ్వరరావు, కొల్ల రాము, పొన్నాన ధర్మారావు, ముద్దాడ భోజరాజు, సభ్యులుగా బలగ గోవిందరావు, చింతాడ రామశంకర్, ఇజ్జిరౌతి వాసు, రావాడ ఖగేశ్వరరావు, చెట్టు రాంబాబు, యారబాటి తేజేశ్వరరావు, మెండ వాసుదేవరావు, రావాడ సుదర్శనరావు, ఇంటి పాండురంగరావు, బొడ్డేపల్లి రాజరత్నరావు, నందిగాన వైకుంఠరావు, ఒమ్మి కృష్ణంనాయుడు, గూనాపు సాయిరాజు, గొద్దు శంకరరావు, గాది వెంకటరావు ఉన్నారు.

• కొత్తూరు ..

పార్టీ అధ్యక్షుడిగా సారిపల్లి ప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా మొజ్జాడ చక్రపాణి, గండివలస ఆనందరావు, జనరల్ కార్యదర్శులుగా మటం పూర్ణ, బూరాడ రమ, పంకజ కుమార్ దాస్, కోశాధికారిగా సాంట్యాన తమ్మినాయుడు, కార్యదర్శులుగా ఎర్లంకి వెంకటరావు, యడ్ల గోవింద, రేసి శ్రీను, వమ్మరవెల్లి శ్రీను ఉన్నారు.

• మెళియాపుట్టి ..

పార్టీ అధ్యక్షుడిగా పల్లి యోగి, ఉపాధ్యక్షులుగా కరణం శశిభూషణరావు, బైపోతు తేజారావు, జనరల్ కార్యదర్శులుగా బెజ్జి పాపారావు, తమ్మినాన రవి, పడాల శ్రీను, కోశాధికారిగా అనెపు కైలాష్, కార్యదర్శులుగా వట్టికుల్ల శంకరరావు, కోట సంజీవరావు, లఖినేన విశ్వనాథం, కరకవలస యుగంధర్, రవ్వల దుర్యోధన ఉన్నారు.

• హిరమండలం ..

పార్టీ అధ్యక్షుడిగా మీసాల వెంకటరామకృష్ణ, ఉపాధ్యక్షులుగా లుకలాపు విగ్నేశ్వర ప్రసాద్, వారణాసి సింహాచలం, జనరల్ కార్యదర్శులుగా సవర గోపాలరావు, మీసాల శంకర్, మిరియాపల్లి గోవిందరావు, కోశాధికారిగా వి.తిరుపతిరావు, కార్యదర్శు లుగా ఎల్.శ్రీనివాసరావు, బి.గోవిందరావు, బి.దాలయ్య, లుకలాపు రమణ, ఎర్ర భాస్కరరావు ఉన్నారు.

• పాతపట్నం ..

పార్టీ ప్రెసిడెంట్‌గా సవిరిగాన ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్లుగా ఏనుగుతల సూర్యం, బాడాన వెంకటరావు, జనరల్ కార్యదర్శులుగా మిరియాబెల్లి అప్పలనాయుడు, గోకవలస రామారావు, చీకటి పద్మరాజు, కోశాధికారిగా నల్లి జగదీశ్వరరావు, కార్యదర్శు లుగా సవిరిగాన శ్రీను, దువ్వారి నారాయణ రావు, ప్రహల్లాద పొల్లాయ్, తిరుపతి రామారావు, కొమ్మురు లక్ష్మీ ఉన్నారు.

• ఆమదాలవలస మండలం..

పార్టీ అధ్యక్షుడిగా తమ్మినేని శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షులుగా మొండేటి కూర్మారావు, పొన్నాడ మాధురి, సహాయ కార్యదర్శులుగా నక్క కన్నబాబు, సోమరాజు మాణిక్యరావు, కోశాధికారిగా గురుగుబెల్లి నీలారావు, కార్యదర్శులుగా మన్యాల వెంకటలక్ష్మి, మట్ట లక్ష్మణరావు, కొల్లి జత్యాక్షి, దామోదర పద్మ, కలిగొట్టు లక్ష్మిని నియమించారు.

• ఆమదాలవలస మున్సిపాల్టీ..

పార్టీ అధ్యక్షుడిగా పొడుగు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా దుంపల శ్యామలరావు, కుంచు జయలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా పాదిలాపు రాజేశ్వరి, బొడ్డేపల్లి రాజు, కోశాధికారిగా జలుమూరు మణికంఠ కౌశిక్, కార్యదర్శులుగా బగాది రాజేశ్వరి, గాయత్రినాథ్, కుప్పిలి జయలక్ష్మి, పడాల భాస్కరరావు, లింగుభేరి తేజేశ్వరిని నియమించారు.

• బూర్జ ..

పార్టీ అధ్యక్షుడిగా ఖండాపు గోవిందరావు, ఉపాధ్యక్షులుగా బగాది వెంకటగోపాలరావు, బినిగి కృష్ణారావు, సహాయకార్యదర్శులుగా బొడ్డేపల్లి నాగరాజు, లసాయి వెంకటరావు, కోశాధికారిగా తొత్తడి సురేష్, కార్యదర్శులుగా సిరిపురపు శ్రీనివాసరావు, దేవాడ మహేశ్వరరావు, బెవర సూర్యారావు, గేదెల శ్రీధరరావు, గంట్రేటి రాముని నియమించారు.

• పొందూరు ..

పార్టీ అధ్యక్షుడిగా పప్పల రమేష్‌కుమార్, ఉపాధ్యక్షులుగా గార ఉమాకుమారి, తమ్మినేని వాసు దేవరావు, సహాయ కార్యదర్శులుగా కొంచాడ గిరిబాబు, అనకాపల్లి సరస్వతి, కోశాధికారిగా బోగి నూకరాజు, కార్యదర్శులుగా కోవిల నాగరాజు, పెయ్యల తవిటి రాజు, ఎస్.తవిటిరెడ్డి, మీసాల అనిత, సూర ఆనందరావుని నియమించారు.

• సరుబుజ్జిలి ..

పార్టీ అధ్యక్షుడిగా బెవర మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బెండి ఆనందరావు, లావేటి విశ్వేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా సురవరపు సింహాచలం, అల్లు శ్రీనివాసరావు, కోశాధికారిగా అత్తులూరి రవికాంత్, కార్యదర్శులుగా వీరఘట్టపు కృష్ణారావు, బద్రి దశరత్నం, సిరిపల్లి శ్రీనివాసరావు, పున్నపురెడ్డి వెంకటరమణ, ఎస్.హేమలతను నియమించారు.